# వరకట్న సమస్య

చివుకుల శ్రీలక్ష్మి



**ఆ**డిటోరియం అంతా సందడిగా వుంది.

అది పెళ్ళివారి సందడి. రిసెప్షన్ జరుగుతోంది. పెద్ద మహారాణీ సింహాసనాల్లాంటి రెండు వెల్వెట్ కుర్చీలలో పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు పెద్ద పెద్ద దండలు మెడలో వేసుకుని కూర్చున్నారు. వారి వెనకాతల ఎఱ్రటి వెల్వెట్ కర్టెన్‌పై హర్ష వెడ్స్ సునంద అని తెల్లని అక్షరాలు రాయబడి వున్నాయి. పూలతో అలంకరింపబడిన నెమలి స్టేజిముందు తలవూపుతూ వచ్చే పోయేవారికి వెల్‌కం చెపుతోంది. రెండు వందల గజాల దూరం నుండి పూల షామియాని కింద నడచి వచ్చే అతిథులపై సన్నని పరిమళపు సెంటు వాసనలు స్ప్రే చెయ్యబడుతున్నాయి. పచ్చని పచ్చిక తడితడిగా వత్తుగా, మెత్తగా నేలంతా కార్పెట్ పరచినట్లున్నది. అక్కడక్కడా గుంపులుగా చుట్టాలూ, ఫ్రెండ్సూ, అధికారులు, అనధికారులూ, పరిచయస్తులూ ఓహ్. ఒక అయిదారువందల మంది జనం.

"విశ్వపతి చాలా అదృష్టవంతుడురా! ముప్పై ఏళ్ళక్రితమే తను కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకుని ఆదర్శవంతుడని నిరూపించుకున్నాడు. కూతురికి పైసా కట్నం ఇవ్వకుండా పెళ్ళి చేసాడు. ఇపుడు అమెరికాలో సెటిల్ అయిన కొడుక్కి కూడా కట్నంలేని పెళ్ళి చేసి అదీ ఆదర్శవంతంగా రిజిష్టరు మారేజి చేసి తన ఉన్నత భావాలు మరోమారు ఋజువు చేసుకున్నాడు" కొడుకు పెళ్ళి రిసెప్షన్‌లో అటూ ఇటూ తిరుగుతున్న విశ్వపతి చెవుల్లో ఆ మాటలు పడుతుంటే విశ్వ కళ్ళముందు గతం కదలాడబోయిన దాన్ని పక్కకు తోసేస్తూ వస్తున్న అతిథులను రిసీవ్ చేసుకుందికి ముందుకి కదిలాడు.

అతడు గతాన్ని తలచుకుందికి జంకుతున్న మనకేం భయం. మనం ఒక్కసారి అతని గతంలోకి చూసొచ్చేద్దామా?

విశ్వపతి ఫైనల్యాలు రోజుల్లో సాంఘిక దురాచారాల మీద జరిగిన వక్తృత్వపు పోటీలలో ప్రథముడుగా వచ్చాడు. తరువాత ఇంటర్ కాలేజి పోటీల్లో వరకట్న సమస్య మీద జరిగిన పోటీల్లో ఫస్టు వచ్చాడు. అంతేకాదు. నిజంగానే విశ్వపతికి కట్నాలు ఇవ్వడమన్నా, తీసుకోవడమన్నా ఏవగింపు. అయితే అతడి కుటుంబం ఏమంత ఆర్థిక పుష్టి కలిగివున్న కుటుంబం కాదు. అందువలన ఆరోజుల్లో కాకినాడ

ఇంజనీరింగ్ కాలేజీలో సీటు వచ్చినా అంత దూరం పంపి హాస్టల్లో ఉంచి చదివించలేని తల్లిదండ్రులు పాలిటెక్నిక్ కాలేజిలో జాయిన్ చేశారు. అయినాసరే, అందులోనే అంచె లంచెలుగా ఎదుగుతూ ఈనాడు ఈ ఉన్నతస్థితిలో నిలబడడానికి అతని భార్య కళ్యాణే ముఖ్యకారకురాలు. కళ్యాణంటే ఎవరో కాదు. అతని మావయ్య కూతురే. చదువు పూర్తి కాకుండానే అతనికి అర్థాంగి అయికూచుంది. స్వర్గానికి పోతానో అని గోలపెడుతున్న నాయనమ్మ ముచ్చట తీర్చడం కోసం చదువు కాకుండానే చిన్నప్పటినుంచీ అనుకున్న మేనరికం చేసుకోక తప్పింది కాదు. తన ఆదర్శాలు నిలుపుకుందికి కట్నం ససేమిరా పుచ్చుకోను అని మంకుపట్టు పట్టిన మేనల్లుడికి ఏం చెప్పాలో తోచక -

"బాబూ! నీకై మేము ఏమీ ఇవ్వము. నా కూతురూ, దాని పిల్లలూ తినడానికి ఇబ్బంది పడకుండా ఓ పదెకరాల మాగాణి భూమి...అహహ..అదీ అమ్మాయి పేర రాస్తాము అంతే. ఇంత కామందుగారి అమ్మాయి కదా! ఓ పాతిక తులాల బంగారమైనా దాని మెడలో లేకపోతే నలుగురూ నవ్వరూ! తరువాత ఏదో మా వేడుక ఓ వంద తులాల వెండి కంచం, ఎనభై తులాల వెండి చెంబూ" అంటూ అవీ ఇవీ పేర్లు చెప్పి కూతురికి బాగానే ముట్టచెప్పాడు మేనమామ. ప్రజల్లో మాత్రం విశ్వపతి కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకున్నాడు. ఆదర్శవంతుడు అని పేరు వచ్చింది. ఇది విశ్వుకి కొంత అసంతృప్తిగానే ఉండేది. కట్నంలేని పెళ్ళి అని ఎవరైనా అంటే అతని పెదవులపై నన్నని మందహాసం వెలువడేది.

విశ్వపతి ఉద్యోగంలో ఒక్కొమెట్టూ పైకెక్కుతూ సీనియర్ ఇంజనీరుగా స్థిరపడేనాటికి కూతురు పావని డాక్టరుగా, కొడుకు శ్రీహర్ష ఇంజనీరుగా పట్టాలు పుచ్చేసుకున్నారు. అమ్మాయి పెళ్ళిచేసి అబ్బాయిపెళ్ళి చేయడం ఆనవాయితీగా కూతురికి సంబంధాలు వెతగ్గా...వెతగ్గా...

వెతగ్గా...వెతగ్గా అని ఎందుకు అంటున్నానంటే విశ్వపతి కట్నం ఇవ్వడు, తీసుకోడు అని ప్రజల్లో వ్యాపింప చేసుకున్నాడు అప్పటికే. స్టేట్సులో ఉద్యోగం చూసుకుని కొడుకు వెళ్ళిపోదామనుకుంటే మరి విశ్వు దేశభక్తి ఏమైపోయిందో పాపం కొడుకుకి వీసా తెప్పించడానికి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నాడు.

ఇంతలో కూతురికి చక్కని సంబంధం కుదిరింది. వాళ్ళుకూడా కట్నం పుచ్చుకోరుట. ఎందుకంటే పెళ్ళికొడుకు తల్లి ఎ.జి.ఆఫీసులో పెద్ద ఆఫీసరు. తండ్రి మంచి పేరున్న కంపెనీలో మేనేజింగ్ డైరెక్టరు. పెళ్ళికొడుకు చండీఘడ్‌లో ఆర్థోపెడిక్స్‌లో ఎం.ఎస్. చేస్తున్నాడు. పెళ్ళికూతురూ...పెళ్ళికొడుకూ ఒకరినొకరు నచ్చుకున్నాక మిగతా విషయాలు మాట్లాడుకుందికి రమ్మని పెళ్ళివారు కబురుపెట్టారు. విశ్వపతీ...కళ్యాణీ వెళ్ళి కూర్చున్నారు. పెళ్ళికొడుకు తల్లి చక్కగా, హుందాగా ఉంది. ఉద్యోగస్తురాలు కదా! ఆదర్శభావాలతో కొడుక్కి కట్నం తీసుకోకుండా పెళ్ళికి ఒప్పుకున్నారు అని మురిసిపోతున్న విశ్వపతితో ఆమె నూటిగా, క్లుప్తంగా విషయాన్ని చెప్పింది.



## మమ్మీ నస

షూటింగ్‌ల కెళ్ళే సినిమా తారలకి వాళ్ళ అమ్మలే పానకంలో పుడకల్లా చికాకు పెడుతుంటారు ఇప్పుడీ వరసలో నిన్న మొన్నటి గ్లామర్ తార హేమమాలని కూడా చేరిపోయింది. ముద్దుల కూతురు ఈషా డియోల్ పగలు రాత్రి అని లేకుండా షూటింగ్‌లలో గంతులేయవలసిరావడం మామా మాలినికి నచ్చలేదు. నూతన దర్శకుడు అర్జున్ సబ్‌లోక్ పని రాక్షసుడిలా అమ్మాయిని శ్రమపెట్టడం తట్టుకోలేక, ఇది మంచి పద్ధతికాదు. నువ్విలాగే అమ్మాయిని నలగ్గొడితే సినిమా రిలీజ్ కాకుండానే అది ముసలదైపోతుంది. అని తమిళయాసలో తిట్టిపోసిందట.

"మా అబ్బాయి పెళ్ళి ఘనంగా చెయ్యాలి అని మేము అనుకుంటున్నాం. అందుకు మీకు ఇష్టమేనా?" ఆమె అడిగిన ప్రశ్నకు కళ్యాణి వెంటనే గబగబా బుర్ర ఊపేసింది. విస్సు ఏదో చెప్పబోతూంటే కళ్యాణి అతని చెయ్యిమీద చిన్నగా గిచ్చుతూ వూరుకోండి అన్నట్లుగా సౌంజ్ఞ చేసింది.

"అంటే...మరేంలేదు. అతనూ, నేనూ కూడా పెద్ద ఉద్యోగస్తులం కదా. బాబు ఫ్రెండ్స్ కూడా తక్కువేం కాదు. అంతాకలిసి సుమారొక ఎనిమిదివందల దాకా ఉంటాం. ఆరోజు ఉదయమే వచ్చి మర్నాడుదయం వెళ్ళిపోతాం. పెళ్ళి ఎలా చేయాలో? వంటలు, టిఫిన్లూ ఏమేమి ఉండాలో, డెకరేషనూ అదీ ఎలా చేయాలో అంతా వివరంగా రాసేసుకుని వుంటే మర్చిపోకుండా, ప్లాన్డ్‌గా చేసేసుకోవచ్చు. పెళ్ళిలో ఒకరినొకరు మాటలు అనుకోవడం నాకు ఇష్టముండదు. మంచిగా, మర్యాదగా, ఘనంగా పెళ్ళి జరిగింది అంటే అది మీకూ, మాకూ కూడా గొప్పే కదా!"

ఆమె చెప్తున్న మాటలకు బుర్రవూపి ఒప్పుకోవడం తప్పిస్తే విస్సుదగ్గర జవాబు లేదు. ఆమె లిస్టు కాగితం అందిస్తూ "మా దగ్గరో కాపీ వుంది. మీరు ఇది దగ్గర ఉంచుకొని అందులో ఉన్నట్లుగా జరిపించేస్తే చాలు" అంది.

వాళ్ళముందు చూడడం ఇష్టంలేక అంగీకారాన్ని వ్యక్తపరచి ఇంటికొచ్చిన కళ్యాణి, విశ్వపతి ఆ కాగితం పూర్తిగా చదివి మూర్ఛపోయినంత పనై పెళ్ళికొడుకు తల్లి సునిశిత దృష్టితో రాసిన ఒక్కో పాయింటూ ఆమె ముందుచూపుకి, గడసరితనానికి అద్దం పడుతున్నాయి.

కాఫీలూ, టిఫిన్లూ ఎప్పుడెప్పుడు ఇవ్వాలో, ఏమేమి ఇవ్వాలో, భోజనాలలో ఏయే ఐటమ్స్ ఉండాలో దగ్గరున్నంచి, తలంబ్రాలలో కలర్ పిల్స్ కలిపితే వీడియోలో ఎంతఅందంగా పడతాయో, వీడియో కేసెట్లు 3 ఒకటి వాళ్ళకి, ఒకటి పెళ్ళికొడుకుకీ, ఒకటి పెళ్ళి కూతురి తల్లి దండ్రులకీ దగ్గర్నుంచి, ఫలక్‌నామాలో వెళ్ళిపోయే బంధువులకు టిఫిన్ ప్యాక్‌లూ, భోజనం ప్యాక్‌లూ ఏమేమి కట్టాలో, ఇంకా ఫస్ట్‌నైట్‌కి ఏ హోటల్‌రూమ్ బుక్ చేయాలో హనీమూన్‌కి ఎక్కడికి పంపించాలో...ఇలా

వివరంగా వాళ్ళు చెప్పినవన్నీ తు.చ. తప్పకుండా చేసిన విశ్వపతికి నాలుగున్నర లక్షల ఖర్చు, అప్పు చూసేసరికి గుండె బేజారెత్తిపోతోంటే విశ్వపతి వాళ్ల కూతురికి ఒక్క పైసా కట్నం ఇవ్వలేదుట. పెళ్లిమాత్రం భలే ఘనంగా చేసాడులే. ప్రజలంతా చెప్పుకుంటూంటే విశ్వపతి పెదవుల మీద మందహాసం వెలసింది.

అందుకే ఇలాంటి ఆడంబరపు పెళ్ళిళ్ళు చేయకూడదని నిర్ణయించుకుంటూ కొడుక్కి రిజిస్టర్ మారేజి చేసి పార్టీ ఇచ్చేద్దాం అని నిర్ణయించుకున్నాడు. కొడుకు అమెరికా ప్రయాణం సెటిల్ అయిపోయింది. వెళ్ళి జాయిన్ అవడం అయింది. ఓ ఏడాది అక్కడ సెటిల్ అయ్యేవరకూ పెళ్ళి చేసుకోనని గట్టిగా చెప్పి మరీ వెళ్లిపోయాడు.

"ఒరే హర్షా! ఇప్పటినుండే సంబంధాలు చూస్తే అప్పటికి నీకు కుదురుతుంది. ఎలాంటి అమ్మాయి కావాలో చెప్పు. తీరా అక్కడే అమెరికన్ని చేసేసుకుంటావో" కళ్యాణి బాధపడలేక "ఇంజనీరింగ్ చదివిన అమ్మాయిని తప్ప మరెవరినీ చేసుకోను" అని ఖచ్చితంగా చెప్పాడు. వీలైతే కంప్యూటర్ ఇంజనీరు కావాలని కండిషన్ కూడా పెట్టాడు.

పిల్ల పుత్తడిబొమ్మలాగ కావాలి కళ్యాణికి. కంప్యూటరు ఇంజనీరు కావాలి పెళ్లికొడుక్కి. ఇంక విస్సుకో. పాపం. ఆదర్శాల పేరుతో రిజిష్టరు మారేజి చేయాలని, కట్నం తీసుకోకూడదనీ వగైరాలు వినగానే.......

పిల్లాడు అమెరికాలో ఉన్నాడుట. ఏ దుర్వ్యసనాలు ఉన్నాయో, ఎయిడ్స్ లాంటి వేమైనా వచ్చే ఉంటాయి. లేకపోతే కట్నం ఎందుకు తీసుకోరు? రెండు, మూడు సంబంధాలు వెనక్కిపోయాయి. విస్సుకి మనస్సులో చివుక్కుమన్నా తన పట్టుదల విడవాలని అనుకోలేదు. ఆఖరికి సునంద అందరికీ అన్నివిధాలా నచ్చింది. అమ్మయ్య. అందరికీ నచ్చిన కంప్యూటర్ ఇంజనీరింగ్ చదివిన పుత్తడిబొమ్మలాంటి అమ్మాయితో శ్రీహర్ష పెళ్ళి కుదిరిపోయింది.

కోడలిని దింపేటపుడు అమ్మా, నాన్న కూడా తనతో అమెరికా వచ్చేటట్టు హర్ష పట్టుపట్టాడు.

"ఒరే! మేమిద్దరం రావడం పోవడం అంటే చాలా ఖర్చవుతుంది కదరా! ఇపుడెందుకు?" తండ్రి చెప్పిన మాటలకు

"మీకెందుకు అవన్నీ? నేను చూసుకుంటాగా" కొడుకు మాటలు విని హర్ష ఈ ఏడాదిలో అమెరికాలో బాగానే సంపాదిస్తున్నాడు అనుకున్నాడు విస్సు.

ముందుగా తేదీని నిర్ణయించుకుని ఆరోజుకి అందరినీ సాయంత్రం పార్టీకి



### ఓ బాయ్ ఫ్రెండ్ కథ

బాలీవుడ్‌లో బాయ్‌ఫ్రెండ్ కథలు చాలా ఉంటాయి. ఈ జాబితాలో తాజా జంట సల్మాన్‌ఖాన్, ఐశ్వర్యారాయ్. జాగ్ సినిమా డైరెక్టర్ మన్సూర్‌ఖాన్ మాకు చనిపోయిందని తెలిసి ఐశ్వర్య తెగ బాధపడిపోయిందట. మన్సూర్‌ని పరామర్శించి వద్దామంటే తోడెవరూలేరు. మామా రాయ్ ఎంత అసహ్యంగా చూస్తున్నా, లెక్కచేయకుండా సల్మాన్, ఐశ్వర్యను వెంటబెట్టుకు తీసికెళ్లాడట. జోష్ డైరెక్టర్‌కి సంతాపం తెలియజేసి వచ్చారు ఎంతయినా తాజా గరల్‌ఫ్రెండ్ కదా! అయినా చొక్కాలు విప్పేసి తిరిగే సల్మాన్ కూడా ఎంతో సున్నితమైన హృదయం దాగి ఉందన్నమాట.

రమ్మని చుట్టాలూ, పక్కాలూ, ఫ్రెండ్సూ అందరికీ ఇన్విటేషన్ కార్డులు పంచారు. అదిగో...ఆ పెళ్ళి రిసెప్షన్ ఇవుడు జరుగుతోంది.

విస్సు గతంలోకి వెళ్లకుండా ముసిముసినవ్వులకు అర్థం తెలిసిందిగా. విస్సు అక్కడ ఆగిపోయాడేమిటి? సీరియస్‌గా ఏదో వింటున్నాడు. ఎవరు?...కళ్యాణి...వాళ్ళ ఫ్రెండ్స్‌తో మాట్లాడుతోంది.

"అవునే కళ్యాణీ! అమెరికా వెళ్తున్నారట కదా! కొడుక్కి కట్నం తీసుకోకుండా ఈ ఖర్చులన్నీ ఎలా భరిస్తున్నావే? లాటరీ ఏమైనా తగిలిందా?" అడిగిన ఆమె చెవి దగ్గరగా లాగుతూ.

"ష్! గట్టిగా అనకు. హర్ష పెళ్ళి కూతురి తండ్రితో ముందే ఫోనులో మాట్లాడి అమ్మాయిపేర అయిదు లక్షలు బ్యాంక్ అకౌంటులో వేస్తేనే చేసుకుంటాను అని చెప్పాడుట. వాళ్ల డాడీకి తెలిస్తే తిడతారని వచ్చిన సంబంధాలన్నీ వెనక్కి పోతూంటే మరి నచ్చిన ఈ అమ్మాయి కూడా కుదరకపోతే వాడి పెళ్లి కష్టమని విస్సుకి చెప్పకుండా దాచవలసి వచ్చింది" గుసగుసలు ఇంకాస్త ఎక్కువయ్యాయి.

పాపం విస్సు ముఖం ఎలా అయిపోయిందో చూద్దామంటే ఆ హోటల్ లోని నియాన్ లైట్ల వెలుతురులో ఫీలింగ్స్ తెలిసి చావవేం ఖర్మ.

"హాయ్! విస్సు. కంగ్రాట్స్. మీ అబ్బాయికి కట్నం తీసుకోకుండా రిజిష్టర్ మారేజిచేసి ఆదర్శ వివాహం చేసావుట" ఎవరో పలకరిస్తుంటే అటు తిరిగిన విస్సు మొహంలోంచి సందిగ్ధంగా వస్తోందిగా మందహాసం. దానినే ఏడవలేక నవ్వు అందామా? Ⓜ


## డియర్ రైటర్స్

- మీ కథలు పది పేజీలకు మించి వుండకూడదు.
- ఏ ఇతర రచనలకు అనుసరణ, అనుకరణ కాదని స్పష్టీకరిస్తూ హామీపత్రం జతచేయాలి
- చిన్న కథలకు ప్రాముఖ్యత వుంటుంది.
- కొత్త రైటర్స్‌ని ప్రోత్సహించడంలో మయూరి ఎప్పుడూ ముందుంటుంది.
- రచనలతోబాటు మీ చిరునామా రాయడం మరచిపోకండి.
- చేతివ్రాత స్పష్టంగా వుండేలా జాగ్రత్తపడండి.
- సాధ్యమైనంత త్వరలో పరిశీలన పూర్తవుతుంది.